మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :109 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 15-09-2024 పేజీలు :4 వెల : 2రూ

## హైడ్రాకు స్పెషల్ పవర్స్




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్‌లో అక్రమార్కులను హడలెతతిస్తోన్న హైడ్రాను రద్దు చేయాలంటూ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైన సందర్భంగా.. ధర్మాసనం పలు ప్రశ్నలు సంధించింది. ఈ క్రమంలోనే.. జీవో 99ను ఛాలెంజ్ చేసిన పిటిషనర్ పలు అభ్యంతరాలను ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా పూర్తిగా చట్టబద్ధమైనదేనని రంగనాథ్ స్పష్టం చేశారు. కార్యనిర్వాహక తీర్మానం ద్వారానే.. హైడ్రాను ఏర్పాటు చేశారని చెప్పుకొచ్చారు. హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ.. అక్టోబర్‌లోపు ఆర్డినెన్స్ వస్తుందని రంగనాథ్ తెలిపారు.మరోవైపు.. త్వరలోనే హైడ్రాకు మరిన్ని విశేష అధికారాలు రానున్నట్టు రంగనాథ్ తెలిపారు. హైడ్రా చట్టబద్ధమైనదేనని.. ఇందుకు సంబంధించిన ఆర్డినెన్స్ అక్టోబర్‌లోపు వచ్చే అవకాశముందని తెలిపారు. ఆరు వారాల తర్వాత.. అసెంబ్లీలో హైడ్రా బిల్లు వస్తుందని తెలిపారు. ప్రస్తుతం సేవలందిస్తున్న గ్రేహౌండ్స్, టాస్క్‌ఫోర్స్ తరహాలోనే హైడ్రా కూడా పనిచేస్తుందని వివరించారు. మున్సిపాలిటీలు, నీటి పారుదల, రెవెన్యూ శాఖలకు తమవంతు సహకారం అందిస్తామని రంగనాథ్ చెప్పుకొచ్చారు.ఇదిలా ఉంటే.. హైడ్రాకు మరో కీలక బాధ్యత కూడా అప్పగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. నగరంలో హైడ్రా నో అబ్జెక్షన్ సర్టిఫికేట్(%చీూజ%) ఇస్తేనే.. నిర్మాణాలు చేపట్టేలా.. ఆ సంస్థకు అధికారాలు కట్టబెట్టనున్నట్టు సమాచారం. అయింతే.. అందుకు సంబంధించిన విధివిధానాలను తర్వలోనే విడుదల చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. దీంతో.. నగరవ్యాప్తంగా ఎక్కడ నిర్మాణాలు చేపట్టాలన్న.. మిగతా శాఖలతో పాటు హైడ్రా పర్మిషన్ కూడా ఉండాల్సిందే అన్నమాట. కాదు కాదు.. అన్ని పర్మిషన్ల కంటే ముందు.. హైడ్రా %చీూజ% ఇస్తేనే మిగతా శాఖలు అనుమతులు ఇచ్చే అవకాశం ఉంటుందన్నమాట.మరోవైపు.. హైడ్రాను రద్దు చేయాలంటూ హైకోర్టులో లక్ష్మి అనే మహిళ పిటిషన్ దాఖలు చేసింది. జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం.. దాని పరిధిలో ఉన్న విచక్షణాదికారాలను ఇతర ఆథారిటీలకు ఇవ్వకూడదని ప్రస్తావించిన పిటిషనర్.. హైడ్రాకు ఎలా ఇస్తారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా.. జీవో 99 ప్రకారం హైడ్రా కమిషనర్‌గా ఆల్ ఇండియా సర్వీసుకు సంబంధించిన అధికారిని లేదా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని నియమించాలని.. కానీ ప్రస్తుతం ఉన్న కమిషనర్‌కు అలాంటి అర్హతలు లేవని ధర్మాసనానికి తెలిపారు. దీంతో... పిటిషనర్ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని రేవంత్ రెడ్డి సర్కారును ఆదేశించింది. కాగా.. తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.

### బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది.
## భట్టి విక్రమార్క విసుర్లు



**నమస్తే హైదరాబాద్ :** పెద్దపల్లి: బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. శాంతిభద్రతలకు తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. శాసనసభలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ నేతలు ఎవరో అసెంబ్లీ స్పీకర్ వెల్లడించారని అన్నారు. ప్రతిపక్ష నేతలు అంటే తమకు గౌరవం ఉందని తెలిపారు. శాంతి భద్రతలు విఘాతం కలిగిస్తే ఏం చేయాలో తమకు తెలుసునని మల్లు భట్టి విక్రమార్క హెచ్చరించారు.బీజేపీ ఉనికి కోసం రాజకీయ డ్రామాలు ఆడుతుందని ఆరోపించారు. ఆ పార్టీని ప్రజలు పట్టించుకోవడం లేదని అన్నారు. దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామ ప్రజలకు రూ. 18 కోట్లు అందజేశామని అన్నారు. రుణమాఫీ విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని చెప్పారు. 2030 వరకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి దిశగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా రైతులకు ఆదాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా రూ. 18 వేల కోట్లను 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు.

## గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ ,సెప్టెంబర్ 14: గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటామని తెలంగాణ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసింది. గల్ఫ్ కార్మికుల కోసం తీసుకోవాల్సిన చర్యలపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నేతలతో ఈ రోజు సమావేశం జరిగింది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ వినోద్ పాల్గొని, గల్ఫ్ బాధితులకు సంబంధించిన 5 అంశాల గురించి చర్చించారు.

## హరీష్‌రావుపై మంత్రి కోమటిరెడ్డి సంచలన ఆరోపణలు



**నమస్తే హైదరాబాద్ :** నల్గొండ: మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. శ్రీజ పాల ఉత్పత్తి కేంద్రం హరీష్‌రావు బినామీ అని.. ఆ పేరుతో ఆయన చేసిన మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని ఆరోపించారు. నల్గొండ, రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల మదర్ డైరీ ఎన్నికలు ఈరోజు(శనివారం) జరిగాయి.

## సుమన్‌కు అక్కినేని నాగేశ్వరరావు అభినయ పురస్కారం..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: విలక్షణమైన పాత్రల్లో నటిస్తూ తెలుగు సినీరంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న గొప్ప నటుడు సుమన్ అని వక్తలు అభివర్ణించారు. సాంస్కృతికబంధు సారిపల్లి కొండల్‌రావు సారథ్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో నిర్వహించిన అక్కినేని నాగేశ్వరరరావు శతజయంతి వేడుకలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా డా.అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ 30వ తెలుగు రాష్ట్రస్థాయి నాటిక పోటీలు నిర్వహిస్తున్నారు.

## రెచ్చిపోయిన కేటీఆర్..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబర్ 14: మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెచ్చిపోయారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన నడుస్తోందని విమర్శించారు. అమెరికా నుంచి హైదరాబాద్ తిరిగొచ్చిన కేటీఆర్.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. సీఎం రేవంత్ రెడ్డి, అరికెపూడి గాంధీలపై ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు.రాష్ట్రంలో ప్రతి వర్గాన్ని మోసం చేసిన ఘన రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము లేక రేవంత్ తొత్తులు చిల్లర ఎత్తుగడలు వేస్తున్నారని మండిపడ్డారు. సీఎం స్వయంగా ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి కండువాలు కప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. సోషల్ మీడియాలో కాంగ్రెస్‌లో చేరినట్లు ప్రచారం చేసుకుని.. హైకోర్టు తీర్పు తరువాత స్వరం మార్చారని విమర్శించారు. రాష్ట్రంలో తొమ్మిది నెలలుగా ఒక వైపు హెడ్ లైన్ మేనేజ్‌మెంట్ చేస్తున్నారని.. మరోవైపు డెడ్‌లైన్‌లను దాటవేస్తూ గారడి మాటలు చెబుతున్నారని రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

## సర్వత్రా ఉత్కంఠ..!




**నమస్తే హైదరాబాద్ :** ప్రస్తుతం తెలంగాణ ప్రజలందరి దృష్టి సెప్టెంబర్ 17 పైనే ఉంది. ఆరోజు హైదరాబాద్‌లో వాతావరణ పరిస్థితులపై సర్వత్రా 2లో

## ఈ నెల 20న కేబినెట్ భేటీ.. రేషన్ కార్డ్, హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత!



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో కీలక నిర్ణయాలు తీసుకునేందుకు ఈనెల 20న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం సెప్టెంబర్ 20న సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో జరగనుంది. కొద్ది రోజులుగా పెండింగ్‌లో ఉన్న పలు కీలక అంశాలపై రాష్ట్ర మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకోనుంది ప్రధానంగా రేషన్ కార్డులకు సంబంధించిన విధానాలు ఖరారు చేయాలని కేబినెట్ యోచిస్తోంది. అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీలో పారదర్శకతను పెంచడానికి మార్పులు చేర్పులు చేయాలన్న ఆలోచనతో కేబినెట్ నిర్ణయం ఉండబోతున్నట్లు తెలుస్తోంది. రేషన్ కార్డులు పొందే అర్హతలపై సవరణలు చేసి, ప్రజలకు మరింత సౌలభ్యంగా అందజేయాలనే ప్రతిపాదనపై నిర్ణయం తీసుకోనున్నారు. 2లో

# ఈ నెల 20న కేబినెట్ భేటీ.. రేషన్ కార్డ్, హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత!

ఇక, హెల్త్ కార్డుల విషయంలో కూడా మంత్రి మండలి చర్చించనుంది. సాధారణ ప్రజలకు ఆరోగ్య సేవల విస్తరణను సులభతరం చేయడానికి ఆరోగ్య కార్డుల పంపిణీపై రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకోనుంది.

హైడ్రా కోసం ఆర్డినెన్స్

%ఇక హైడ్రాకు చట్టబద్ధతను తీసుకురావడానికి ఆర్డినెన్స్ ఇచ్చే అంశాలు కేబినెట్ చర్చించనున్నారు. హైడ్రా ఇప్పటి వరకు 99 జీవో ద్వారా మాత్రమే కొనసాగుతుంది. దీనికి చట్టబద్ధత కల్పించడానికి ఆర్డినెన్స్ ఇవ్వాలనే ఆలోచన చేస్తుంది రేవంత్ సర్కార్. దీంతో ఈ కేబినెట్‌లో ఆ అంశం పై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.ఇక రైతుల సంక్షేమానికి సంబంధించి రేవంత్ సర్కార్ ప్రత్యేక పోకస్ చేయనుంది. రైతులకు మద్దతుగా చేపట్టిన రైతు భరోసా పథకంపై కేబినెట్‌లో కీలక చర్చ జరగనుంది. దీని అమలుకు సంబంధించి రోడ్ మ్యాప్ ఖరారు చేయనున్నట్లు సమాచారం. అలాగే, విద్యా రంగంలో సంస్కరణల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయదలచిన విద్యా కమిషన్, రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రైతు కమిషన్‌లపై కేబినెట్ లో చర్చ జరగనుంది.

వరదలపై కేంద్ర సాయం కోసం తీర్మానం..

ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదలు రాష్ట్రంలోని పలు ప్రాంతాలను దెబ్బతీశాయి. ఆ వరదల వల్ల జరిగిన నష్టాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లడానికి, సహాయం కోరుతూ తీర్మానం చేసి పంపాలని కేబినెట్ యోచిస్తోంది. ఈ వరదలు పంటలను, దెబ్బతీసి ప్రజలకు తీవ్ర నష్టం కలిగించాయి. దీంతో కేబినెట్ తీర్మానం చేసి పంపాలని యోచిస్తున్నారు. ఈ సమావేశం ద్వారా పలు కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకోబోతోంది రాష్ట్ర కేబినెట్. అయితే మంత్రి మండలి సమావేశానికి సంబంధించి అధికారిక ఎజెండా వస్తే మరింత క్లారిటీ రానుంది.

# సర్వత్రా ఉత్కంఠ..!

ఉత్కంఠ నెలకొంది. ఓవైపు.. సెప్టెంబర్ 17వ తేదీనే హైదరాబాద్‌లో మహానిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఖైరతాబాద్ మహా గణపతితో పాటు నగర వ్యాప్తంగా ఉన్న బడా గణేషులు మంగళవారం రోజునే హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం కానున్నాయి. కాగా.. సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవం కూడా ఉండటంతో.. రాజకీయ కార్యక్రమాలు కూడా జోరుగా జరగనున్నాయి. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఈరోజున వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించనున్నాయి.అయితే.. సెప్టెంబర్ 17న ప్రభుత్వపరంగా పబ్లిక్ గార్డెన్స్‌లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే జరుగుతోంది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులను కూడా సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించటం గమనార్హం. మరోవైపు.. పరేడ్ గ్రౌండ్స్‌లో బీజేపీ ఆధ్వర్యంలో మరో కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇక.. ఎంఐఎం ఆధ్వర్యంలో సౌత్ జోన్‌లో ర్యాలీ నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనూ పలు కార్యక్రమాలు జరపనున్నారు. అయితే.. ఒకే రోజున మహానిమజ్జనంతో పాటు తెలంగాణ విమోచన దినోత్సాలు కూడా జరుగుతుండటంతో.. శాంతి భద్రతలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో.. ఆరోజు ఎలాంటి పరిణామాలు జరగనున్నాయోనన్నది సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.అయితే.. ఈనెల 17వ తేదీన నిమజ్జన ఏర్పాట్లపై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీవీ ఆనంద్.. ఖైరతాబాద్ మహాగణపతిని మధ్యాహ్నం ఒంటి గంటన్నరలోపే నిమజ్జనం చేయనున్నట్టు తెలిపారు. నిమజ్జనాల కోసం హైదరాబాద్‌లో రూట్స్ పరిశీలిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. నిమజ్జనం సాఫీగా సాగేలా అన్ని శాఖల అధికారులు, హై లెవెల్ కమిటీ అంత సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ముందుకు సాగుతున్నామని సీవీ ఆనంద్ తెలిపారు.నిమజ్జనం రోజు (సెప్టెంబర్ 17న) 25 వేల మంది పోలీసులు బందోబస్తులో ఉంటారని సీవీ ఆనంద్ తెలిపారు. 15 వేల మంది సిటీ పోలీసులు, 10 వేల మంది పోలీసులు జిల్లాల నుంచి వస్తున్నారని తెలిపారు. హుస్సేన్ సాగర్ వైపు వస్తున్న ట్రై కమిషనరేట్ పరిధిలోని విగ్రహాలు.. ప్రశాంతంగా నిమజ్జనం అయ్యేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# వక్ఫ్ బాధితులకు న్యాయం చేయండి..

## జేపీసీ సభ్యురాలు డీకే అరుణకు వినతిపత్రం అందజేసిన మేయర్



బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ వక్ఫ్ బాధితుల సమస్యకు పరిష్కారం చూపేందుకు జేపీసీ తరుపున చొరవ తీసుకోవాలని బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ జేపీసీ సభ్యురాలు డీకే అరుణను కోరారు. శనివారం నాడు వక్ఫ్ బాధితుల సమస్యపై అధ్యయనం చేసేందుకు బోడుప్పల్ కార్పొరేషన్ అర్ఎన్ఎస్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొని వక్ఫ్ భూ సమస్య పరిష్కారం కోసం వినతిపత్రం అందించారు.గత పాలకులు చేసిన పాపాలే ఇప్పుడు పది వేల కుటుంబాలకు శాపంగా మారిందని తెలిపారు. వక్ఫ్ భూమి నుండి ఈ భూములను విముక్తి చేసేందుకు రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, భూక్య సుమన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన కడిపికొండ కాంగ్రెస్ నాయకులు

కాజీపేట్ సెప్టెంబర్ 14 (నమస్తే హైదరాబాద్)పాడి కౌశిక్ రెడ్డి మహిళలపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా కడిపికొండ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్కూరి రమేష్ ఆధ్వర్యంలో కడిపికొండ మెయిన్ రోడ్డు పై దిష్టిబొమ్మ దహనం చేసి అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలోకి 38 మంది (కాంగ్రెస్) ఎమ్మెల్యేలు వెళ్లినప్పుడు ఎందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేయలేదని వారు అన్నారు ..ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు మాట్లాడితే తెలంగాణ ప్రజలు ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుంది అని అన్నారు

ఈ కార్యక్రమంలో మాజీ పి.ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్మేట వెంకటరమణా గౌడ్ గారు, 44వ డివిజన్ ప్రెసిడెంట్ రాజారపు స్వామి, బట్టుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల సదానందం యాదవ్, సీనియర్




నాయకులు ఆకారపు శివాజీ , కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దాబా సతీష్ రెడ్డి కాజిపేట్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాము ( రమేష్), కడిపికొండ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శీలం రమేష్ , సీనియర్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి,నర్మెట్ట సుధాకర్, దామరుప్పుల కోటి,నర్మెట వేణుగోపాల్, బత్తిని విజయ గిరి, రుద్రోజు సంపత్, బస్కే రవి, దామరూపల శ్రీనివాస్,బస్కే దిలీప్, సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం



పోచారం సెప్టెంబర్ 14 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ (అన్నోజిగూడ) లో 15- 9- 2024 (ఆదివారం) నారపల్లి చౌదరిగుడా టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించబడే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ జిల్లాలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారిని సత్కారించనూనారు, ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కోదండరాం (ఎమ్మెల్సీ) పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, రాళ్ల బండి కిరణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు తొంట సత్యనారాయణ, సంఘం కార్యవర్గ సభ్యులు సిహెచ్ శ్రవణ్ కుమార్, డి రవి, టి కృష్ణ, ఎం యాదయ్య, బి భాస్కర్, ఎన్ రాములు, ఎస్ సత్యం, నాగమల్లు, తదితరులు పాల్గొన్నారు

# సగర సంఘం ఆధ్వర్యంలో వినాయకుని వద్ద అన్నదానం ..

## ముఖ్యఅతిథిగా హాజరైన సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు

నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అంజయ్య నగర్ సగర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సగర సంఘం అంజయ్య నగర్ అధ్యక్షులు మోడల నరసింహ సగర ఆధ్వర్యంలో పట్టాబి చౌదరి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంజయ్య నగర్ కాలనీలో ఉన్న దాదాపు నాలుగు వేల మంది అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం శెట్టి సీతారాం సగర, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మన్యంకొండ సగర,సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డపార రవిసగర,కోశాధికారి మోడల రవికుమార్ సగర,ఉపాధ్యక్షులు సూర రాజు సగర,గుంటి కృష్ణ సగర,రాజు సగర,గ్రేటర్ యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరి దండి సాయిబాబ సగర, యువజన సంఘం అధ్యక్షులు కే.పి.వెంకటేష్ సగర,ప్రధాన కార్యదర్శి ఖాజా సగర,కోశాదికారి సత్యనారాయణ సగర, తదితర సగర సంఘం కార్యవర్గ సభ్యులు,యువజన సంఘం సభ్యులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు





# ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

## పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) : వినాయక నవరాత్రి ఉత్సవాలను సందర్భంగా మేడ్చల్ జిల్లా పీర్జాదిగుడ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవాలను అంగరంగ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లో ఏర్పాటుచేసిన పలు వినాయకమండపాలలోని గణేష్ లను మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గాదయాకర్ రెడ్డి, బోయిన్పల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దేశ గోని శ్రీనివాస్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులువీరమల్ల సత్యనారాయణ,మాడుగుల చంద్రారెడ్డి లు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిధులను శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ప్రజలందరూ గణాధిపతి కృపతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నారు. ఇందులో చెరుకు మహేష్ గౌడ్,కొల్తూరి సాయి,శ్రీను నాయక్,మాధవ్ రెడ్డి,ఉమేష్ రెడ్డి,సందీప్ రెడ్డి తదితరులు పాలుగొన్నారు

# అందుబాటులో ఉన్న చెరువులలో నిమజ్జన ఏర్పాట్లు చేసుకోవాలి

ఎంపీడీవో ధారా శ్రీనివాస్



నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 14)రాబోవు మూడు రోజులలో అనగా ఈ నెల 15,16,17 లలో ప్రతి గ్రామంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం జరుగుచున్నందున అందరూ కూడా తమ తమ గ్రామాల్లో అందుబాటులో ఉన్న చెరువులలోనే నిమజ్జనం ఏర్పాట్లు చేసుకోవాలని శనివారం ఎంపీడీవో దారా శ్రీనివాస్ ఒక ప్రకటనలో అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వినాయక నిమజ్జనం సందర్భంగా అన్ని శాఖల సిబ్బంది, ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు,భక్తులు, ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీ వారు నిమజ్జన ప్రదేశాలలో కంపచెట్లు చెత్తా చెదారం పూర్తిగా తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చక్కగా నిర్వహించాలని తెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమం పూర్తి అయ్యేవరకు పోలీసుశాఖ వారు అందుబాటులో ఉండాలన్నారు నిమజ్జనం జరిగే ప్రతి చెరువు కుంట,కాలువల వద్ద గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్యదర్శి లు విధులలో ఉండాలన్నారు. ప్రజలందరూ సహకరించి కార్యక్రమం విజయవంతం చేయాలని మండల ప్రజలకు, గణేష్ ఉత్సవ కమిటీలకు తెలియచేశారు.

# ఫ్రెండ్స్ యూత్ గణపతి ఆధ్వర్యంలో అన్నదానం



కాజిపేట్ సెప్టెంబర్ 14 (నమస్తే హైదరాబాద్ ) పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం లో 47వ డివిజన్ బాపూజీ నగర్ మెయిన్ రోడ్ లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్ సత్యవరం మధుకర్ కాలేశ్వరం వంశీనాథ్ మరియు యూత్ సభ్యులు కొంకటి దయాకర్ ,బంగారు నవీన్ ,గబ్బినతులసి కృష్ణ, బంగారు సతీష్ ,మోతిలాల్ ,కాలనీవాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అనుభవంతోనే వృత్తి నైపుణ్యం సాధ్యం : ఆర్ బి ఐ డిప్యూటీ గవర్నర్ హొటి. రబి శంకం

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : ఏ రంగంలోనైనా డిగ్రీలతోనే విద్యార్థులు నిపుణులు కాలేరని, తాము ఎంచుకున్న రంగంలోని విషయాలను అధ్యయనం చేయడం, పరస్పర చర్చలు, హొఅనుభవంతోనే నైపుణ్యం సాధ్యమౌతుందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్ బి ఐ) డిప్యూటీ గవర్నర్ టి. రబి శంకర్ హొఅన్నారు. ఇన్సూ రెన్స్, రిస్క్ మేనేజ్ మెంట్ హొఅంత సులభమైన విషయాలు కావని, ఈ వృత్తి పట్ల విశ్వాసం, నిర్వహణలో నిబద్ధత, అంకితభావం వారి ఎదుగుదలకు దోహదపడతాయని అన్నారు. హొఐ ఆర్ డి ఎ ఐ, తెలంగాణ ప్రభుత్వం సంయుక్త సౌజన్యంతో కొనసాగుతున్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ అండ్ రిస్క్ మేనేజ్ (ఐ ఐ ఆర్ ఎం) స్నాతకోత్సవం అత్యంత ఘనంగా శనివారం గచ్చిబౌలిలో జరిగింది. సభలో ఐ ఐ ఆర్ ఎం డైరెక్టర్ అటను కె.దాస్ స్వాగతోపన్యాసం చేయగా ఐఆర్ (ఫైనాన్స్, ఇన్ వెస్ట్ మెంట్) సభ్యులు, ఐ ఐ ఆర్ ఎం డైరెక్టర్ రజ్ కుమార్ సిన్హా, ఆర్ బి ఐ రీజినల్ డైరెక్టర్ కమల్ పట్నాయక్, ఐ ఆర్ డి ఎ ఐ శాశ్వత సభ్యులు బి.ఇసి.పట్నాయక్, హొఐ ఆర్ డి ఎ ఐ సభ్యులు సత్యజిత్ త్రిపాఠి, హొఎస్ బి ఐ లైఫ్ తెలంగాణ రీజినల్ డైరెక్టర్ అభిషేక్ ఖర్ మజుందార్ తదితరులు పాల్గొన్నారు. సంస్థలో 2022 హొ2024 విద్యా సంసవత్సరంలో వివిధ కోర్సులలో గ్రాడ్యుయేషన్ పూర్తిన విద్యార్థులకు డిగ్రీలను, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలను రబి శంకర్ అందజేశారు. ఈ సందర్భంగా టి. రబి శంకర్ మాట్లాడుతూ జీవితంలో, వృత్తిలో సమస్యలను ఎదుర్కొవడం కళాశాలలో పాఠ్యాంశాలను విని నేర్చుకున్నంత, పరీక్షలు రాసి ఉత్తీరుణలైనంత సులభం కాదని, ఎంత ఎక్కువ పనిచేస్తే అంత అనుభవాన్ని సాధించడానికి



వీలవుతుందన్నారు. మార్కెట్ రైతులు పండించిన ఉత్పత్తులకు హొతగిన గిట్టుబాటు ధర రాదని, అయినా వారు సాగు చేస్తూనే ఉంటారని, ఇంత క్లిష్టమైన సమస్యను అర్ధం చేసుకోవడం ఎంతో ముఖ్యమని విద్యార్థులకు ఆయన ఉదహరించారు. బీమా రంగంలో పనిచేసే వారు కేవలం తమ లాభాల కోసమే కాకుండా వినియోగదారుల ప్రయోజనాలను కూడా దృష్టిలో ఉంచుకుని సరికొత్త హొస్కీమ్స్ రూపొందించిడానికి ఆలోచనలు చేయాలని ఆయన విద్యార్థులకు ఉద్బోదించారు. తమకు పెద్ద హొదా వచ్చిన అనంతరం కొత్త ఆలోచనలు చేయాలనుకోవడం కాకుండా వృత్తి చేపట్టినప్పటి నుంచే ఇలాంటి హొసృజనాత్మక ఆలోచనలు చేయాలని, అప్పుడే వృత్తిలో హొఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. హొఈ రంగంలో పనిచేసే వారు లీడర్లుగా ఎదగాలనుకుంటే తమతో పనిచేసే సహచరులను కూడా తమతో పాటు ఉన్నత స్థానాలకు తీసుకుపోవాలని ఆయన అన్నారు. డైరెక్టర్ కె.దాస్ స్వాగతోపన్యాసం చేస్తూ బీమా రంగంలో 2030 నాటికి 25 వేల మంది నిపుణుల అవసరముంటుందని అంచనా వేశారన్నారు. ఈ అవసరాలకు, డిమాండ్ కు అనుగునంగా తమ ఇనిస్టిట్యూట్ వచ్చే ఏడాది నుంచి కొత్త కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. సంస్థలో వంద శాతం ఉద్యోగవకాశాలు ఉన్నాయని, ఇటీవల అమెరికాలో ఐ ఐ ఆర్ ఎం కు చెందిన నలుగురు విద్యార్థులు ఇన్సూరెన్స్, రిస్క్ మేనేజ్ మెంట్ వర్క్ షాప్ విజేతలుగా నిలవడం గర్వకారణమన్నారు.

# గణేష్ ఉత్సవాల సందర్భంగా డిజెలకు అనుమతి లేదు - సిఐ రఘువీర్ రెడ్డి




నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 14 ) గణేష్ ఉత్సవాల సందర్భంగా నిమజ్జనం రోజు గాని శోభాయాత్రలో గాని డీజే లకు అనుమతి లేదని సిఐ రఘువీర్ రెడ్డి అన్నారు. శనివారం నాగారం మండలంలోని డీజే యజమానులతో మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజేలు నిర్వహించడానికి అనుమతి లేదని ఎవరైనా పోలీసువారి ఆదేశాలు ఉల్లంఘించి డీజే నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించుకోవాలని గణేష్ ఉత్సవ కమిటీలకు ప్రజలకు తెలియజేశారు.

# గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ గంగాధర్ రెడి



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం హొగచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి హొడివిజన్ లోని నల్లగండ్ల హుడా కాలనీ,ఎన్టీఆర్ నగర్ లో నవ చైతన్యం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండలపాలలో హొఏర్పాటు చేసిన గణనాథులు హొప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హొఅన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హొఆయన మాట్లాడుతూ ఆ గణనాథుని ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలని, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాధుని వేడుకునట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి, నల్లగండ్ల హుడా కాలనీ ఉపాధ్యక్షులు రంజిత్ పూరి, ప్రధాన కార్యదర్శి భరత్, సంయుక్త కార్యదర్శి కృష్ణ మూర్తి, కోశాధికారి దొర బాబు, సీనియర్ నాయకులు రాజు నాయక్, శ్రీరాములు, ఆకాశ్ పూరీ,గోవర్ధన్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,నవ చైతన్యం యూత్ అసోసియేషన్ అధ్యక్షులు చైతన్య, వైస్ ప్రెసిడెంట్ నవీన్, అభిరామ్ ,సీనియర్ నాయకులు రాజు నాయక్, శ్రీరాములు గోవర్ధన్,గణేష్ కమిటీ సభ్యులు ,స్థానిక నేతలు,భక్తులు,బస్తి వాసులు ,కార్యకర్తలు,పాల్గొన్నారు.

# గోవింద నామస్మరణతో మారుమోగిన శ్వేతార్క ఆలయము



కాజిపేట్ సెప్టెంబర్ 14 (నమస్తే హైదరాబాద్ ) వరంగల్ పట్టణంలో హనంకొండ లోని కాజీపేటలో గల స్వయంభు శ్రీ శ్వేతార్క మూలగణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో జరుగుతున్నటువంటి 2024 గణపతి నవరాత్రి కల్యాణ మహోత్సవాలలో భాగంగా నేడు ఆలయంలో శ్వేతార్క గణపతికి విశ్వక్సేనారాధన నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా గిరిధర స్వామి ఆధ్వర్యంలో 108 మంది భక్తులు విష్ణు సహస్రనామ పారాయణం, గోవింద నామములు, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. 108 మంది భక్తులు చదివిన గోవింద నామాలతో ఆలయమంతా మారుమోగింది. అనంతరం ఆలయ దీక్షా గురు స్వామి దేవుళ్ళపల్లి సదానందం నేతృత్వంలో దీక్షా స్వాములు ఏకాహమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ వైదిక నిర్వాహకులు రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ 24 గంటల పాటు గణపతి నామ సంకీర్తన ఉంటుందని కలియుగంలో నామస్మరణ వల్లనే ముక్తి లభిస్తుందని భక్తులు దీక్షా స్వాములు ఈ నామ సంకీర్తనలో పాల్గొనడం వలన స్వామివారి సంపూర్ణ అనుగ్రహం తపోఫలం లభిస్తుందని తెలిపారు. జోషి మల్లికార్జున శర్మ, బెజవాడ అనంత చార్యుల ఆధ్వర్యంలో సుదర్శన హోమ కార్యక్రమం నిర్వహించారు. హోమానంతరం భక్తులకు ఆలయంలోని అన్నపూర్ణ భవనంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల ఇన్చార్జ్ తుమ్మ శ్రీనివాస్, సునంద, ఉమారాణి, కల్పన, అరుణ, రాజిరెడ్డి, రాజేష్ స్వామి, హర్ష స్వామి, కళ్యాణ్ గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు..

## ప్రత్యేక పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు...

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ) : గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ నగరపాలక సంస్థలోని వివిధ డివిజన్లలోహొగల గణేష్ మండపాలను ముఖ్య అతిథులుగా హొమాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేయర్ అమర్ సింగ్,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పార్టీ అధ్యక్షులు,కార్పొరేటర్లు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొని వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు గణేష్ కమిటీ వారు వారికి శాల్వాతోహొ సన్మానం చేయడం జరిగింది. అనంతరం “అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.



## 2024 స్వచ్ఛత హి సేవ కార్యక్రమ వాల్ పోస్టార్ ను ఆవిష్కరించిన కొండల్ రెడ్డి




పోచారం సెప్టెంబర్ 14 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ కార్యాలయంలో 2024 స్వచ్ఛత హి సేవ కార్యక్రమ వాల్ పోస్టార్ ను ఆవిష్కరించిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. 17-09-2024 నుండి 02-10-2024 నిర్వహించునటువంటి స్వచ్ఛత హి సేవ - 2024 కార్యక్రమములో భాగంగా పట్టణములో నిర్వహించవలసిన కార్యక్రమాలు, స్వచ్ఛత ప్లెడ్జ్, డోర్ టూ డోర్ అవగహన కార్యక్రమము, గ్రామా సభ మానవ హారం, సెల్ఫి పాయింట్, విద్యార్థులకు స్వచ్ఛ భారత్ పైన పోటీలు, స్వచ్ఛత రన్, శుభ్రం చేయవలసిన అటువంటి, చెత్త వేసే ప్రదేశాలను గుర్తించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కమీషనర్ విరారెడ్డి, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వి రవీందర్, మేనేజర్ అంజన్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, నాయకులు సామల బుచ్చిరెడ్డి , అకిటి బల్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు..

### ప్రత్యేక పూజలు చేసిన ఝాన్సీ రెడ్డి





దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని , దేవరుప్పుల కామారెడ్డి గూడెం . మానుపహాడ్ గొల్లపల్లి, గ్రామాలలో వివిధ రూపాలలో కొలువుదీరిన గణనాథున్ని గ్రామ కమిటీల ఆధ్వర్యంలో లంబోధరుడి ప్రత్యేక పూజలల్లో ముఖ్య అతిథిగా పాల్గొని, విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పలు అన్నదాన కార్యక్రమాలనూ ప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గ్రామాల్లోకి వస్తున్న జాన్సమ్మ గారికి, అర్చకులు పూర్ణకుంభలతో, మహిళలు స్థానికులు సాంప్రదాయ కోలాట నృత్యాలు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు, పలువురు సమస్యలు చెప్పుకోగా, అందరి సమస్యలు, పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ. ప్రజలు దేవుడి ఆశీస్సులతో వరదల నుండి బయటపడ్డామని, పంటలు బాగా పండి,రాష్ట్రమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని అందరిపై వినాయకుడి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి వెంట .ఈ కార్యక్రమంలో బి మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ , మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్,ఉత్సవ కమిటీ నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు

## గణపతి పూజలో పాల్గొన్న దంపతులు..



బోడుప్పల్: నమస్తే హైదరాబాద్: బోడుప్పల్ 17వ డివిజన్ లో రామ్ రెడ్డి నగర్ కాలనీ నందు చిన్నారులు సాత్విక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ వద్ద బిక్కి మల్లేష్ సులోచన దంపతులు. కళ్లెం అశోక్ రెడ్డి సింధు దంపతులు. రవీందర్ రెడ్డి సౌజన్య దంపతులు. బాలకృష్ణ శ్రీవాణి దంపతులు. సుశీల్ సుమ దంపతులు. పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కృష్ణ. హరి శంకర్ గౌడ. రాజేష్. రాజు. రాంబాబు. లక్ష్మణ్ గౌడ్. సంపత్. జైపాల్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పై కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో హత్యాయత్నం కేసు నమోదయింది. బీఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. గాంధీతో పాటు ఆయన కుమారుడు పృథ్వీ , సోదరుడిపై కూడా కేసు నమోదయింది ఇద్దరు కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్ లను నిందితులుగా చేర్చారు. వీరిపై బీఎన్ఎస్ సెక్షన్లు 189, 191(2), 191(3), 61,132,329,333,324(4)324(5)351(2) %తీ/ష% 190 కింద గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ నెంబర్ 1393 కింద శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్ గౌడ్ తదితరులపై బీఎన్ఎస్ 190 సెక్షన్ కింద కేసు నమోదు చేశారనీ పోలీసులు తెలిపారు.

## నూతన హ్యుందాయ్ అల్కాజార్ కార్ ను ప్రారంభించిన కార్పొరేటర్లు




నమస్తే హైదరాబాద్, (శేరిలింగంపల్లి న్యూస్) : చందానగర్ డివిజన్ పరిధిలోని మదినగూడ లోని లక్ష్మీ హుందాయి షోరూంలో శనివారం హౌచందానగర్ డివిజన్ కార్పొరేటర్ హౌమంజుల రఘునాథ్ రెడ్డి ,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లు ముఖ్య అథిదిగాలుగా హాజరై నూతన మోడల్ హౌహ్యుందాయ్ అల్కాజార్ హౌకార్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు ముందుగా షో రూమ్ నిర్వాహకులకు హౌశుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ హౌకస్టమర్లకు నమ్మకంగా అనుగుణంగా మంచి సేవలను అందజేస్తూ వ్యాపార రంగంలో ముందుకు వెళ్ళాలని సూచించారు. కస్టమర్ల ఆదరణ అభిమానం పొందిన ప్రతి వ్యాపారస్తుడు అగ్రస్థానంలో వుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సేల్స్ హౌ సాయి గోపాల్ , నవీన్, సాయికుమార్ , స్థానిక నాయకులు , అవినాష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బావని చౌదరి, మమత , సంతోష్ ముదిరాజ్, అబ్రహం,శివ ముదిరాజ్ , అవినాష్, వెను, రహిమతుల్ల, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎలకంటి రాములు, తాడిశెట్టి నీరజ చిత్ర పటాలకు నివాళీలు అర్పించిన ఎమ్మెల్యే నాయిని

కాజీపేట సెప్టెంబర్ 14 (నమస్తే హైదరాబాద్)వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి 61 వ డివిజన్ కార్పొరేటర్ దివంగత ఎలకంటి రాములు మరియు మాజీ కార్పొరేటర్హౌతాడిశెట్టి విద్యాసాగర్ సతీమతీ కీ. శే తాటికొండ నీరజ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటాలకి పూలువేసి నివాళీలు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## లెన్విన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం



పోచారం సెప్టెంబర్ 14 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలోని, 7వ వార్డులో లిన్విన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, పోచారం మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ దేవేందర్ ముదిరాజ్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డ్ ప్రెసిడెంట్ మెండు మధుకర్ రెడ్డి, లేన్విన్ యూత్ ప్రెసిడెంట్ లక్కాకుల మధు, సాకేత్, ముఖేష్, వెంకటేష్, మదన్మోహన్, వంశి, భాను, మహేష్, విష్ణు, శివ, సాయి, ఆర్ జి కె ప్రజలు పాల్గొన్నారు

## హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



పోచారం సెప్టెంబర్ 14 (నమస్తే హైదరబాద్)మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి, సామల సందీప్ రెడ్డి, 9వ వార్డ్ అధ్యక్షుడు ఏదుల శ్రీను గౌడ్ విచ్చేశారు. ముగ్గుల పోటులో 45 మంది పాల్గొన్నారు, ముగ్గులను పరిశీలించి 45 మంది లో 1స్ట్ ప్రైజ్ కార్తీక ( 59 నెంబర్ ). 2వ ప్రైజ్. గీతిక(62 నెంబర్ ). 3వ ప్రైజ్ అన్నపూర్ణేశ్వరి ( 60 నెంబర్ ) విజేతలకు మెట్టు బాల్ రెడ్డి మరియు శ్రీను గౌడ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు, వినోద్, జగన్, నవీన్, అశోక్, సతీష్, అహ్మద్, సాయి తేజ, సాయి, రవి, శ్రవణ్, వినయ్, బంటీ, శ్రీనాథ్, వంశి, అఖిల్, సన్నీ, బన్నీ, యేసు, రాకేష్, 9వ వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హరిహర శ్రీ సాయి ఆనందమయి లంబోదరుడికి ప్రత్యేక పూజలు



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్హరిహర శ్రీ సాయి ఆనందమయి లంభోదరుడికి 118 రకాల ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించిన మహిళలు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ శ్రీ సాయి ఆనందమయి గేటెడ్ కమ్యూనిటీలో నెలకొల్పిన గణనాధుడికి శనివారం నాడు కమ్యూనిటీలోని మహిళలంతా కలిసి స్వామి వారికి 118 రకాల ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించారు. అంతకుముందు గణపతి హెూమం నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ కుటుంబ సభ్యులు, పెద్దలు, మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..